

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 17 జులై 2025 పేజీలు 8


## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అర్హులైనవారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని రేకుల చౌడపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో,జంగమయ్యపల్లి గ్రామంలో గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో 30మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో యన్మన్ గండ్ల గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ,జడ్చర్ల నియోజకవర్గంలో నిరుపేదలైన ఇల్లు లేని వారినీ గుర్తించి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, తొలివిడతలో నియోజకవర్గంలో 3500ఇళ్లను మంజూరు చేశామని, మరో విడతలో 3,500 ఇల్లు మంజూరవుతాయన్నారు. ఇల్లు నిర్మించు కున్నవారికి నాలుగు విడతల్లో 5లక్షల రూపాయలు మంజూరవుతాయని,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా జరిగిందన్నారు, వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ,మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఎంపీడీవో జయరాం నాయక్,తహసిల్దార్ శ్రీనివాస్,ఏఎంసి చైర్మన్ హరలింగం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ తులసి రామ్ నాయక్, నాయకులు భూపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వాసు యాదవ్,నవాజ్ రెడ్డి,రమేష్ గౌడ్, అమరేష్, కోట్ల రాజేష్, సురేష్, హజర్ ఆలీ, ఖాజా, శ్రీహరి, రఘువీర్ శర్మ,రాజశేఖర్,సంతోష్ నాయక్, గోపాల్ నాయక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల ద్వారా

## పేదలకు నాణ్యమైన విద్య అందించాలి

- విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగిత రాణ
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యా శాఖ డి.ఈ.ఓలు, ఎం. ఈ. ఓ.లు, హెచ్.ఎం.లు, సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** విద్యార్థులకు. నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించేందుకు ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు.బుధవారం మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు,విద్యార్థుల ఎన్ రోల్మెంట్,పదవ తరగతి ఫలితాలు,బోధనా పద్ధతులు పరిశీలించారు. అనంతరం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డి.ఈ. ఓ లు,ఎం. ఈ. ఓ లు,స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు,సెక్టార్ అధికారులతో విద్యార్థుల ఎన్ రోల్ మెంట్,ఎస్.ఎస్.సి.లో ఫలితాలు,కె.జి.బి.వి,మోడల్ స్కూల్ లలో ఎస్.ఎస్.సి.ఫలితాలు సమీక్షించారు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ అచీవ్ మెంట్ సర్వే,యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్, పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ గణాంకాల సర్వే ప్రకారం 2021 సంవత్సరం లో భారత దేశంలోని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో నాణ్యమైన విద్య లో 36 వ స్థానం నుండి 2024 లో పది స్థానాలు మెరుగు పడి 26 వ స్థానం కు చేరుకున్నట్లు,ఇంకా మెరుగుపరచాలని తెలిపారు. రానున్న పది సంవత్సరం లలో వన్ ట్రిలియన్ ఎకానమీ గా రాష్ట్రంను తీర్చిదిద్దే విధంగాప్రభుత్వం ముందుకు వెళుతున్నందున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను రాష్ట్రం ను మరింత ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కు నిధులు విడు దల చేస్తున్నట్లు,విధ్య ప్రగతి లో ప్రభావం కనిపించాలని అన్నారు.ప్రభుత్వం విద్యా రంగంలో ప్రభుత్వం రూపొందిస్తున్న పాలసీ లు క్షేత్రస్థాయిలో అమలు బాధ్యత విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయుల పై ఉందని అన్నారు. ఉన్నత విద్యార్హతలు, మంచి సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నందున పేద కుటుంబాలు ఎక్కువ ఖర్చుతో ప్రైవేట్ పాఠశాలలకు మిగతా 2లో

## మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుంది

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి లక్ష్యం
- ప్రజలకు సేవ చేసేందుకు న్యాయవాద వృత్తిని వదులుకొని ప్రజా జీవితంలోకి వచ్చా
- దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎరేవంత్‌రెడ్డి లక్ష్యమని అందుకు అనుగుణంగా మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు వడ్డీలేని రుణాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని రెండు మండలాలు మదనపూర్, కొత్తకోటకు సంబంధించి రాయల్ ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేశానికి తొలి మహిళ ప్రధాని అయిన ఇందిరమ్మకు ఉక్కు మహిళాగా పేరుగాంచిందన్నారు. 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో అమెరికా మధ్యవర్తిత్వానికి తలొగ్గకుండా పాకిస్తాన్ పై విజయం సాధించి పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా విడగొట్టిందని గుర్తు చేశారు. అలాంటి ఉక్కు మహిళా ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ఆర్థికంగా



బలోపేతం చేస్తేనే కుటుంబాలు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వీలుకల్పించి రూ.6500 కోట్లు ఆర్టీసీ యాజమాన్యానికి చెల్లించింది అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో 43 వేల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుందన్నారు. ఇందుకు రూ.1.26 కోట్ల రూపాయలు మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి**



**కృష్ణ మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గూలాబి జెండా ఎగరేసి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో నిర్వహించిన ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పార్టీ చేపట్టాల్సిన ప్రణాళికలు, వ్యూహాలను కార్యకర్తలకు , నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తూ, నిరుపేదలను విస్మరిస్తున్నారని పలువురు కార్యకర్తలు వెల్లడించారు. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందించకుండా కాంగ్రెస్‌నాయకులు అరాచకమైన పరిపాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అమలు కు చేతగాని 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందన్ని విమర్శించారు. నాట్లు పడే సమయంలో రైతు బంధు వేసి రైతన్నలకు పెట్టుబడి సహాయం అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
17 జులై 2025

## కొత్త చిన్న జంగి రెడ్డి ఘనంగా సంతాప సభ

### - హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలానికి చెందిన కొత్త యశోద ఫంక్షన్ హాల్ యజమాని, కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారవేత మరియు సంఘ సేవకుడు కొత్త చిన్న జంగి రెడ్డి సంతాప సభ ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త చిన్న జంగి రెడ్డి మండల ప్రజలకు మరియు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి సేవ కార్యక్రమాలను మరియు దేవస్థానానికి ఆర్థిక సాయం చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారని తన సేవలను స్మరించుకుంటూ కొత్త చిన్న జంగి రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించాడు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన మిత్రుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు మొత్తంలో హాజరై నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్ ఆఫీసర్ కట్టా చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు,సింగల్ విండో మాజీ చైర్మన్ మద్దు నరేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

(మొదటిపేజీ తరువాయి)

గత సీజన్లో రైతు భరోసా ఎగ్గొట్టి, కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం మాత్రమే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేసి మళ్ళీ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సభ్యురాలు చిట్టెం సుచరిత రెడ్డి, రాజుల అసిరెడ్డి, మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహాగౌడ్, రాజేష్ గౌడ్, కృష్ణ బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వై.శివప్ప బీఆర్ఎస్ మాగనూరు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి , ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మహదేవ్, అశోక్ గౌడ్, శంకర్ నాయక్, మోనేష్, అబ్దుల్ ఖాదర్, భీమ్, రవి, క్షిరలింగప్ప, తిప్పయ్య, మారెప్ప, పల్లె మారెప్ప, అశోక్ గౌడ్, రాఘవేంద్ర, రాఘవేంద్ర గౌడ్, అమ్రేష్, ఉమ్మడి మండలాల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుంది

(మొదటిపేజీ తరువాయి)

విద్యుత్ శాఖకు చెల్లించడం జరిగింది. 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజలు సన్న బియ్యం కొనుక్కోలేక లావు బియ్యం తినలేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా ప్రజలకు తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు వ్యవసాయ సాగుకు పెట్టుబడి సాయం కింద రైతులందరికీ రైతు భరోసా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ధరణివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నందున ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేసి దానిస్తానంలో రైతులకు మేలు చేసే భూభారతి చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూముల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.విద్యా, వైద్యానికి బలోపేతం చేసేందుకు నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించడం జరుగుతుంది. రూ. 200 కోట్ల వ్యవయతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించడం జరుగుతుందన్నారు మహిళలకు ఆర్థికంగా బలోపేతంవచేసేం దుకు స్కూల్ యూనిఫారం లు మహిళా సంఘాల ద్వారానే కుట్టించడం జరిగింది. త్వరలో కొత్తకోట మిరాస్ పల్లి వద్ద మహిళలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆర్టీసీ బస్సుకు యజమానులను చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన వస్తువులు హైదరాబాద్‌లో వెళ్లి అమ్ముకొని లబ్దిపొండడానికి శిల్పారామంలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా లోన్ భీమా సైతం కల్పించడం జరిగింది. లోన్ తీసుకున్న మహిళా చనిపోతే లోన్ మాఫీ అవుతుందన్నారు. అనంతరం మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025– 26 సంవత్సరానికి వడ్డీలేని బ్యాంకు రుణాలు రూ.8.30 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు మండల మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ. 2.38 లక్షల చెక్కును, కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి రూ. 6529903 చెక్కును అందజేశారు. ఆర్టీసీ బస్సు నుండి వచ్చిన అద్దె రూ.138936 చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, మాదాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పావని, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండల సమాఖ్య అధ్యక్షులు చెన్నమ్మ, జయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు

### - డిసిఎమ్ఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి
### - సభ్యత్వ నమోదు పై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



**బాలానగర్, మేజర్‌న్యూస్:** ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందనీ కావున ఉమ్మడి బాలానగర్ మండలాల రైతులు ప్రతి ఒక్కరు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లో సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం సహకార సంఘం కార్యాలంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పై బాలానగర్, రాజాపూర్ మండలాలకు సంబంధించిన రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి డిసిఎమ్ హెచ్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి డిఎస్ఓ శంకర చారి, జిల్లా అధికారులు హాజరయ్యారు ఇందులో రైతులు సభ్యత్వం తీసుకోవడానికి ఉండాల్సిన నియమ, నిబంధనలను వివరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం తీసుకోవడం ద్వారా కలిగే లాభాలను వివరించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఎఫ్పిఓలు ఎక్కువగా తెలంగాణకే వచ్చాయని మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడు రాగా బాలానగర్‌కు ఒకటి వచ్చిందన్నారు. ఇందులో రైతులు కచ్చితంగా ఉండాలని, మొత్తం 750 మంది సభ్యులు ఉండాలని, ప్రతి ఒక్కరు 2000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. ఎఫ్పిఓ 15 లక్షలు అవుతాయని, లిక్విటీ కింద కేంద్ర ప్రభుత్వం మరొక 15 లక్షలు జమ చేస్తుందని తెలిపారు. ఈ 30 లక్షలను సభ్యులు వ్యవసాయం రంగాల్లో వివిధ పనిముట్లను ఉపయోగించేందుకు వాడుకోవచన్ని సూచించారు. అలాగే ఎఫ్పిఓ లు లాభంలో ఉంటే ప్రభుత్వం కోటి నుండి రెండు కోట్ల వరకు రుణం అందజేస్తుందన్నారు. సహకార సంఘాల ద్వారా సేవ చేయడమే ప్రధాన అజెండా అన్నారు. ఎఫ్ పి ఓలో ఇండివిజ్వల్ కు లోన్స్ ఇవ్వరని, సభ్యులకు మాత్రమే లోన్ వర్తిస్తాయని అవగాహన కల్పించారు అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. వైస్ చైర్మన్ ప్రతాప్, ఆదిరమణ రెడ్డి, లక్ష్మణ్ నాయక్ , వెంకటేశ్వర్ రెడ్డి, మురళిధర్ రెడ్డి, హరిసింగ్, మంజు నాయక్ నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రావ్, మల్లేష్ యాదవ్, పర్వతాల్ రెడ్డి , భాస్కర్ నాయక్, యుగేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, ఉడిత్యాల మల్లేష్ , శివానంద్ రెడ్డి ఉమ్మడి మండలాని చెందిన రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆభరణాల షాపులో దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు

### - రూ. 1.5 లక్షల నగదు, వెండి ఆభరణాలు, వాహనాలు స్వాధీనం నిందితుల అరెస్ట్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ ఆభరణాల దుకాణం దొంగతనాన్ని పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ. 1.5 లక్షల నగదు, వెండి బార్లు, వెండి పాదపట్టీలు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు. వారి అరెస్టుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. 2025 జూలై 3వ తేదీన ఉదయం 10 గంటల ప్రాంతంలో శాంతినగర్లో ఉన్న శ్రీనివాస జ్యూవెల్లెర్స్ అనే ఆభరణాల షాప్లో అటెన్షన్ డైవర్షన్ ద్వారా దొంగతనానికి పాల్పడిన సంఘటనపై బాధితుడు గుజరాతీ శ్రీనివాసులు శాంతినగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దొంగలు షాపులోని యజమానుడి గైర్వాజరులో నగదు మరియు వెండి ఆభరణాలతో ఉన్న సంచిని అపహరించి పారిపోయారు. నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు: రూ. 1,50,000/- నగదు 1 వెండి బార్ (841 గ్రాములు) 5 జతల వెండి పాదపట్టీలు (389 గ్రాములు) 2 పల్సర్ బైకులు (ఒకటి నంబరు ప్లేట్ లేని వాహనం) ఈ సొత్తును స్వాధీనం చేసుకోవడం లో స్థానిక మధ్యవర్తుల పంచనామా ఆధ్వారంగా సాక్ష్యంగా నమోదు చేశారు. నిందితుడి ఆధారంగా ఇతర ముగ్గురు నిందితులు (సోను, పాలపర్తి శివ, పాలపర్తి ప్రవీణ్) ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారని గుర్తించారు. వారు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారి పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితుడు బోగిరి రవి గతంలో కూడా పిక్ పాకెట్, దొంగతనాల కేసుల్లో జైలుకెళ్లిన పునరావృత నేరస్తుడిగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. ఇతడు స్నేహితులతో కలిసి ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నట్టు ముసుగులు తొలగించారు. ప్రజలు తమ ఆస్తిని రక్షించుకో వడంలో అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. శాంతినగర్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంలో విజయవంతంగా పనిచేసిన తమ సిబ్బందిని అభినందించారు.

## పేదలకు నాణ్యమైన విద్య అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని అన్నారు. కేవలం జిల్లాలో పదవ తరగతి ఫలితాలు చూడకుండా ప్రతి మండలం, పాఠశాల,టీచర్,విద్యార్థి వారీగా విశ్లే షించాలని,ఫలితాలు మెరుగు పరచి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థులు అత్యుత్తమ ఎక్స్ లెన్సీ దిశగా వెళ్లాలని అన్నారు.ప్రతి విద్యార్థి పై దృష్టి సారించాలని అన్నారు. ఫలితాల్లో సబ్జెక్ట్స్ వారీగా పరిశీలించి ఏ సబ్జెక్ట్స్ లో వంద శాతం ఫలితాలు రాని సబ్జెక్ట్ టీచర్ లకు క్లస్టర్ స్థాయిలో శిక్షణ నివ్వాలని సూచించారు. మండల విద్యా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి గుర్తించిన లోపాలు వెంటనే 10,15 రోజుల్లో సరి చేసుకోవాలని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో చేసిన తీర్మానాలు అమలు చేసే బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల దే బాధ్యత అన్నారు.విద్యార్థుల సంఖ్య ప్రకారం టీచర్ నిష్పత్తి ఉండాలని అన్నారు. జిల్లాల వారీగా గత సంవత్సరం, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ సమీక్షించారు. విద్యార్థులను ఎన్ రోల్ మెంట్ యు డైస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.ఇందుకు ఆధార లేకుంటే మండల అదార్ సెంటర్ ద్వారా ఆధార్ నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ అయిన విద్యార్థులు . తిరిగి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా చూడాలని అన్నారు.ఎన్ రోల్ మెంట్ అయిన విద్యార్థులను మానిటర్ చేయాలని అన్నారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలో,కొత్తకోట మండలం లో ఎన్ రోల్ మెంట్ పెరగడం పట్ల ఆమె విద్యా శాఖ అధికారులను అభినందించారు.ఎన్ రోల్ మెంట్ పెరిగిన పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేసే యోచన ఉందని అన్నారు మూత పడి తిరిగి ఓపెన్ అయిన పాఠశాలలకు 2 లక్షల గ్రాంట్ స్టడీ మెటీరియల్,పెయింటింగ్, తదితర అవసరాలకు అంద చేస్తున్నట్లు తెలిపారు. విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ పాఠశాలలకు సక్రమంగా హాజరు కానీ పిల్లల్ని మానిటర్ చేయాలని,రిజిస్టర్ లు నిర్వహణ చేయాలని అన్నారు.పాఠశాలలకు హాజరు కాని విద్యార్థులను తల్లి దండ్రుల దృష్టికి తీసుకు వెళ్లి వారితో మాట్లాడి తిరిగి హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. కె.జి.బి. వి లలో టీచింగ్ ఖాళీలు వుంటే గతంలో నిర్వహించిన పరీక్షలో వెయిటింగ్ లిస్టు నుండి జిల్లా కలెక్టర్ ఆమోదం తో భర్తీ చేయాలని అన్నారు. సమావేశం లో ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఆవిష్కరణ చేశారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎన్ రోల్ మెంట్ లో, పదవ తరగతి రిజల్ట్స్ లో మంచి ఫలితాలు సాధించిన మండలాల ఎం.ఈ. ఓ లను ఆమె సన్మానించారు. సమావేశం లో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,నారాయణ పేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ప్రణయ్ కుమార్ విద్యాశాఖ సంయుక్త సంచాలకులు మదన్ మోహన్, వెంకట నర్సమ్మ,అర్ జె.డి.విజయలక్ష్మి,డి.ఈ. ఓ.లు ప్రవీణ్ కుమార్(మహబూబ్ నగర్), గోవింద రాజు (నారాయణ పేట),రమేష్(నాగర్ కర్నూల్),అబ్దుల్ ఘని(వనపర్తి,గద్వాల) తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల సందర్శన తొలుత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా జడ్చర్ల లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాబ్ ను ప్రారంభించారు.విద్యార్థులతో మాట్లాడారు.భవిత సెంటర్ ను అక్కడ వారికి కి గల వసతులు పరిశీలించారు. మహబూబ్ నగర్ పట్టణం లో డైట్ కళాశాలను సందర్శించి నూతనంగా 8.26 కోట్ల అంచనా వ్యయంతో జి౦1 లో నిర్మిస్తున్న కలశాల భవనం నిర్మాణం పరిశీలించి నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం షాష గుట్ట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల బోధన గమనించారు. అనంతరం పి.ఎం.శ్రీ ద్వారా నిర్మించిన కంప్యూటర్ లాబ్ పరిశీలించి అక్కడ లైట్స్,ఫ్యాన్ లు,కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు.మొదటి అంతస్తులో ఏటీఎల్ లాబ్ పరిశీలించారు.ఇంకా సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు.విద్యా శాఖ కార్యదర్శి తో పాటు విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,విద్యాశాఖ సంయుక్త సంచాలకులు మదన్ మోహన్, వెంకట నర్సమ్మ,అర్ జె.డి.విజయలక్ష్మి డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మేరాజ్ ఉల్లా ఖాన్,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,విద్య మౌలిక వసతుల సదుపాయాల సంస్థ ఈ ఈ రామ చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మండలకేం ద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ బుధవారం అకస్మి కంగా తనిఖీ చేశారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్యులు, స్టాప్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది, విధుల్లో సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దావాఖానాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులను ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

### - డివైఎఫ్ఐ గ్రామ కమిటీ డిమాండ్



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రవి డిమాండ్ చేశారు. మినీ స్టేడియం ఏర్పాటు గురించి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి మరియు ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎన్నికల ముందు హామీ ఇవ్వడమే తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ/డివైఎఫ్ఐ , మరియు ఏపీజే అబ్దుల్ కలాం స్మారక కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న సంక్రాంతి పండుగ సమయంలో స్థానిక ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా వచ్చి హామీలు ఇచ్చినా మినీ స్టేడియం ఏర్పాటు హామీ పగటి కలగానే మిగిలి పోయిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి క్రీడమైదానాన్ని ఏర్పాటు చేయకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అంతా ఏకమై వారి సత్తా ఏంటో చూపిస్తామని నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్, గ్రామ నాయకులు రాము, బాలకృష్ణ, రాజు,సలేశ్వరం,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ నిర్మాణానికి సిమెంట్ అందజేత



**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి మండల పరిధి లోని లింగసాని పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం పున: నిర్మాణానికి బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చరిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 100 బస్తాల సిమెంట్‌ను తన అనుచరుల ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అడిగిన వెంటనే సహకరించిన ఉప్పల వెంకటేష్‌కు గ్రామస్తుల ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, కిరణ్, శేఖర్ రెడ్డి పరశురాములు, భీమయ్య,సత్యం,శ్రీను, శంకర్ ,వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరావు, రొడ్డ వెంకటేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉర్సు వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం రామయ్య బౌలీలో హజ్రత్ షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ దర్గా, షేక్ అబ్దుల్ రెహమాన్ హుస్సేన్ షా ఖాద్రి షర్ఫి ఉర్సు వేడుకలను మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాతే షరీఫ్ కార్యక్రమంలో భక్తి గీతాలు ఆలపించారు. వైభవంగా గంథోత్సవ వేడుకలు నిర్వహించారు. పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో 10వ ధార్మిక సభ నిర్వహించారు. వేడుకల్లో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ మహ్మద్ రఫీయోద్దీన్ హుస్సేని, సయ్యద్ మహమూద్ హుస్సేని, సయ్యద్ మహమ్మద్ కాజం మొహియుద్దీన్ మహ్మద్ అబ్దుల్ మొయిజ్, ఇఫ్తేకార్, కర్నూల్ కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని తదితరులు పాల్గొని ధార్మిక సందేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మత పెద్దలు సయ్యద్ యూసుఫ్ షర్ఫీ, సయ్యద్ సుల్తాన్ చిస్తీ, హకీమ్ మొహియుద్దిన్ హుసేని, దర్గా ముతవల్లి షేక్ సైఫోద్దిన్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి బీమా తప్పనిసరి

### - అచ్చంపేట ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీకాంత్
### - బాధిత కుటుంబానికి రూ.20 లక్షల భీమా చెక్కు అందజేత



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రతి బ్యాంకు ఖాతాదారుడు తప్పనిసరిగా జనరల్ ఇన్సూరెన్స్ (ప్రమాద భీమా) తీసుకోవాలని అచ్చంపేట ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీకాంత్ సూచించారు. ప్రమాదం అనేది ముందుగానే చెప్పలేని ఘటన అయినందున, ప్రతిఒక్కరూ భవిష్యత్తును కాపాడుకు నేందుకు బీమా అవసరమని అన్నారు. డిసెంబర్ 31, 2024న అచ్చంపేట వై జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అచ్చంపేటకు చెందిన రాఘవేందర్ రెడ్డి కుటుంబానికి ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా మంజూరైన రూ.20 లక్షల ప్రమాద బీమా పరిహారం చెక్కును బుధవారం అచ్చంపేట బ్యాంకు నందు ఆయన తండ్రి వెంకట్ రెడ్డికి అందజేశారు. రాఘవేందర్ గతంలో ఏడాదికి రూ. 1000 చెల్లించి ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని మేనేజర్ తెలిపారు.రూ. 500 చెల్లిస్తే రూ.10 లక్షలు రూ. 1000 చెల్లిస్తే రూ.20 లక్షలు,రూ. 2000 చెల్లిస్తే రూ.40 లక్షల వరకూ బీమా కవరేజీ లభిస్తుందని, ఇన్సూరెన్స్ ఉన్న వారికి ప్రమాద సమయంలో ఆర్థిక భరోసా లభిస్తుందని, ప్రజలు అజాగ్రత్తగా ఉండి బీమా తీసుకోకపోతే, ఒక వేళ అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబం తీవ్రంగా నష్టపోతుందాని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి, తమ కుటుంబ భవిష్యత్తును కాపాడేందుకు బీమా తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ చీఫ్ మేనేజర్ అమర్ బాబు, ఎస్బీఐ జనరల్ ఏరియా మేనేజర్ సనత్, అకౌంటెంట్ దేవి, గ్యాస్ ఆఫీసర్ శ్రీను, అగ్రి ఫీల్డ్ ఆఫీసర్ రాంభూపాల్, సిబ్బంది సందీప్, గిరి, రాజు, ఝాన్సీరాణి, నవీన్, ఇసాక్, లక్ష్మి, మాసూమ్, పాల్గొన్నారు.

## బీసీ ముఖ్యమంత్రిని చేసే దమ్ము కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఉన్నదా?

### - బీసీలు స్థానిక సంస్థలకే పరిమితమా?
### - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** స్థానిక సంస్థల రిజర్వేషన్ల పేరుతో మరో సారి బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను బీఎస్పీ స్వాగతిస్తుందన్నారు. కానీ కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసే దమ్ము ఉన్నదా? అంటూ ప్రశ్నించారు. బీసీ లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తేవడం కాదు అసెంబ్లీ,పార్లమెంటులో వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కేవలం ఎంపీటీసీ,సర్పంచులకే బీసీలను పరిమితం చేసి చట్ట సభల్లో బీసీల స్థానాలను ఆదిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ ఎస్ కబ్జా చేసి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, పార్లమెంటుకు ఆధిపత్య కులాలు పోవాలె,స్థానిక సంస్థల్లో బీసీలు ఉండాలా? కాంగ్రెస్ చెప్పే సామాజిక న్యాయం ఇదేనా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆధిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని, అన్ని వర్గాలకు సామాజిక న్యాయం,జనాబా నిష్పత్తి ప్రకారం సీట్లు కేవలం బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి ఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం

### - మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య



**అచ్చంపేట మేజర్న్యూస్:** సుప్రీం కోర్టు సూచనలు పాటించకుండా రాష్ట్ర ప్రభుత్వం దళితులలోని వెనుకబాటు తనాన్ని గుర్తించకుండా, సరైన జనాభా లెక్కలు లేకుండా 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ లను 3 గ్రూపులుగా కులాల వారిగా విభజించి గ్రూప్ 3లో ఉన్న మాలలకు 5% రిజర్వేషన్ మాత్రమే కేటాయించడం తోపాటు, మాలలకు విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కకుండా ఇచ్చిన 5,% రిజర్వేషన్ కూడా మాలల కు దక్కకుండా కుట్రపూరితంగా రోస్టర్ పాయింట్ల ను కేటాయించారని మాల విద్యార్థి,నిరుద్యోగులకు నష్టం జరిగేలా ఉన్న రోస్టర్ విధానాన్ని తక్షణమే సవరించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ ఇటీవల విడుదలైన నోటిఫికేషన్లలో ఒక్క ఉద్యోగం కూడా గ్రూప్ 3కి కేటాయించబదలేదంటే రోస్టర్ విధానం ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్థమవుతుందని చెన్నయ్య అన్నారు. శాతవాహన యూనివర్సిటీ నోటిఫికేషన్ లో ఎస్సీ లకు 6 ఉద్యోగాలు కేటాయించినప్పటికి గ్రూప్ 3లోని 5% ఉన్న మాలకులాలకు ఒక్క ఉద్యోగం కూడా కేటాయించబడలేదని, అందుకే రోస్టర్ విధానాన్ని సవరించటం తో పాటు పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 28న అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్టు చెన్నయ్య పేర్కొన్నారు.ఈ సమావేశంలో కుంద మల్లికార్జున్, కే నాస రయ్యా,బాలస్వామి,, బాల కిష్టయ్య, జక్కి గోపాల్ ,రాజేష్, శ్రీని వాస్, శ్రీకాంత్, కుమార్, నంద, రాముడు, రామంజ నియులు, పాండ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, అభివృద్ధి, గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించిన :ఎం.ఈ.ఎఫ్ నాయకులు

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఇటీవల నూతనంగా రాష్ట్ర క్యాబినెట్లో షెడ్యూల్ కులాల అభివృద్ధి మరియు గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ, బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ,మాదిగ ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా కమిటీ తరఫున ఈరోజు హైదరాబాదులోని (జూబ్లీహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్) మంత్రిని వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో మాదిగలకు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాసనసభ్యులను తీసుకోవడం ద్వారా మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్టు అయిందని తెలియజేశారు. అదేవిధంగా మంత్రి ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల యొక్క సమగ్ర అభివృద్ధి మరియు గిరిజన మరియు మైనార్టీ వర్గాలకు విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ రంగాల్లో ఆయా వర్గాలకు అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. మంత్రివర్యుల సన్మాన కార్యక్రమంలో



ఎం.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోర్ల బాలరాం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశపోగు కేశవులు, ఎంఈఎఫ్ నాయకులు ఉషోదయ, శు భోదయ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉల్లాస్ ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉల్లాస్ అనేదికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 15 సంవత్సరాలు నిండిన నిరక్షరాస్యులుగా ఉన్న వయోజనులను అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమమని కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామంలోని నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా బోధన చేసి అక్షరాస్యులుగా మార్చాలని ఎంఈఓ కోరారు. చదవడం, రాయడం ,సంఖ్యాశాస్త్రం, డిజిటల్ అక్షరాస్యత, ఫైనాన్షియల్ అక్షరాస్యత వంటి లక్ష్యాలతో కూడుకున్నదని, ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి శిక్షకుడిగా డి, ఆర్, పి, రఘురామారావు, పరిశీలకునిగా రాష్ట్ర ఎస్ ఆర్ పి, లక్ష్మీ నరసింహారావు, వివో ఏలు, ఏపీఎం, కంప్యూటర్ ఆపరేటర్, పిఆర్పీలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించండి : ఎమ్మెల్యే వంశీకృష్ణ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండలోని రాయల్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ పున: ప్రారంభోత్సవ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని బంక్ యజమాని ఎడ్ల నరేష్ యాదవ్ తో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన సూచించారు. హిందుస్థాన్ కంపెనీకి చెందిన చమురు పెట్రోల్, డీజిల్ వాహన వినియోగదారులకు అధిక మైలేజ్ అందించే ఇంధనంగా పేరుగాంచిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, సీనియర్ నాయకులు,కుటుంబ సభ్యులు ఎడ్ల మధు యాదవ్, కొట్టం వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లి పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న గోపాలమిత్ర పోస్టులను భర్తీ చెయ్యరా?




**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న గోపాలమిత్ర పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఒకే ఒక గోపాలమిత్రతో పశు వైద్యానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలంటున్నారు. 25 గ్రామపంచాయతీలు ఉన్న మండలంలో గోపాలమిత్రులు లేకపోవడం పశువైద్యం, కృత్రిమ గర్భధారణ పై ప్రభావితం చూపుతుందని, ప్రభుత్వ పెద్దలు స్పందించాలని కోరుతున్నారు. ఒకే ఒక గోపాలమిత్ర ఉండటంతో కొన్నిసార్లు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడి పశువులను, గేదెలను పెంచుకుంటున్నా రైతులు వాటికి ఏమైనా జరిగి మరణిస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే గోపాల మిత్రులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే శ్రమదానం



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్-ఎస్ విద్యార్థులచే శ్రమదానం చేయించారు. ఏపుగా పెరిగిన గడ్డి, కలుపు, ఇతర పిచ్చి మొక్కలను విద్యార్థులు శ్రమదానం చేసి అన్ని కళాశాలల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుపుల శ్రీధర్, జేఎల్ ఇన్ కామర్స్ మరియు సీనియర్ అధ్యాపకురాలు కే .పద్మావతమ్మ పర్యవేక్షించారు. కళాశాల అధ్యాపకులు అందరూ ఉత్సాహంతో పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు.

# రైతుల"బలం"బలగం"ఎఫ్‌పీఓ

**- జిల్లా సహకార అధికారి శంకరాచారి**

**- రైతుల నేస్తం ఎఫ్‌పీఓ**

**- సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు**



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతుల బలంగా, బలగంగా పనిచేస్తుందని జిల్లా సహకార అధికారి శంకరాచారి అనగా,రైతులకు నేస్తంగా ఎఫ్‌పీఓ ఉపయోగపడతాయని మండల సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో, జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన,ఎఫ్‌పీఓ సభ్యత్వ అవగాహన సదస్సులో శంకరాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 311ఎఫ్‌పీఓ ఉన్నాయని,మన జిల్లాలో ఉన్న 7ఎఫ్‌పీఓలలో నవాబుపేట్ మండలం కూడా ఉండడం సంతోషదాయకమని, ఈ సంస్థ రైతుల సామూహిక శక్తిని పెంచుతుందని,రైతుల అవసరాల కోసం పనిచేస్తుందని, రైతులు ఒకరికొకరు సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవచ్చని, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి, కొనుగోళ్లు చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నరసింహులు మాట్లాడుతూ చిన్న,సన్నకారు రైతులకు ఎఫ్‌పీఓ ముఖ్యమైనవని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి సహాయపడతాయని, రైతుల ఎఫ్‌పీఓ సభ్యత్వం పొందటం వల్ల తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చని, వ్యవసాయంలో మరింత లాభదాయకంగా కొనసాగుతుందని, త్వరలోనే మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 'డ్రోన్లు' అందుబాటులో ఉంటాయని, మండల పరిధిలోని రైతులందరూ వీటిని ఉపయోగించు కోవచ్చని అన్నారు .మండల ఏఎంసీ చైర్మన్ హరలింగం మాట్లాడుతూ దేశంలో ఏ వస్తువును ఉత్పత్తి చేసిన వాటి ధర ఉత్పత్తిదారుడు నిర్ణయిస్తాడని,ఆ ధర ప్రకారమే వినియోగదారులు వస్తువులను కొంటారని, అదేవిధంగా రైతు ఉత్పత్తి చేసే పంటలకు ధర నిర్ణయించే అధికారం రైతుకు వచ్చినప్పుడే రైతు ఆర్థిక స్థితిగతులు బాగుపడతాయని,రైతు పండించే పంట ధర నిర్ణయించే అధికారం రైతుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,జిల్లా సహకార ఆడిటర్ టైటాప్ పాల్,నోడల్ ఆఫీసర్ లావణ్య, ఎంఏఓ కృష్ణ కిషోర్,ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మాజీ ఎంపీపీలు అనంతయ్య, శీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్లు ప్రతాప్, వెంకటేష్, శశిధర్ రెడ్డి, అంకం ఆంజనేయులు, నాగ ఆంజనేయులు, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, గండు చెన్నయ్య, తాహెర్, గండు తిరుపతయ్య, సింగిల్ విండో కార్యదర్శి హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనపత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలి

**- ఎన్ని హామీలు ఇచ్చినా నీటిలోని బుడగలే**

**- నేడు కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలి**

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**







**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** కంపెనీలు ఆర్గనైజర్లు ఎకరాకు రెండు క్వింటాళ్లు తీసుకుంటామన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం అయిజ మండలం బింగిదొడ్డి స్టేజి దగ్గర చుట్టుపక్కల గ్రామాల విత్తనపత్తి రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల నిరసనకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి విరమింప చేయడానికి వచ్చిన డిఎస్పి మొగిలయ్య మరియు ఐజ మండల తాహసిల్దార్ జ్యోతి మరియు మండల వ్యవసాయ శాఖ అధికారులు అడిషనల్ కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడించగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో కంపెనీలను మరియు ఆర్గనైజర్ లను చర్చలకు పిలుస్తామని రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేసేలా ప్రయత్నం చేస్తామని రైతులు నేడు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు అని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపు కలెక్టర్ ఆధ్వర్యంలో కంపెనీలు మరియు ఆర్గనైజర్లు హాజరవుతున్న సందర్భంగా ఏ రైతుల నుండి అయితే ఎకరాకు రెండు క్వింటాలు తీసుకుంటామని చెప్పారో ఆ రైతులందరూ కూడా నేడు కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఇప్పటికే కంపెనీలు ఆర్గనైజర్లు రైతులపై అనేక రకాలుగా మోసాలకు గురి చేస్తూ దోపిడికి గురి చేస్తున్నారని, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలు నుంచి అనేక పోరాటాలు చేస్తున్నా కూడ కంపెనీల ఆర్గనైజర్ల యొక్క ఆగడాలు మాత్రం ఆగడం లేదని ఇకనైనా ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి పెట్టి జిల్లాలో సుమారు 40 వేల మంది పైగా విత్తనపత్తి సాగు చేస్తున్నటువంటి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో దేశంలోనే విత్తనపత్తి భాండాగారంగా ప్రసిద్ధి చెందిన జోగులాంబ గద్వాల రైతులు అన్యాయానికి గురవుతారని అన్నారు. ఫౌండేషన్ సీడ్ ఇచ్చి రైతులు విత్తనపత్తిని నాటిన తర్వాత క్రాసింగ్ కు సిద్ధమవుతున్న సమయంలో ఎకరాకు రెండు క్వింటాలే తీసుకుంటామని ఆర్గనైజర్లు అనడంతో రైతులలో ఆందోళన వ్యక్తం అవుతున్నదని ఇప్పటికే ఎకరాకు లక్షకు పైగా పెట్టుబడి పెట్టిన రైతులు లబోదిబోమంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న మల్దకల్ మండలం అధ్యక్షుడు విష్ణు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గోపాల్,నేతన్న, గోపాల్, మీసాల కిష్టన్న, బీచుపల్లి,గొర్ల తిమ్మప్ప, ఉప్పరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ దేవాలయ కొబ్బరికాయ టెండర్ వేలం 3,53,116



కల్వకుర్తి మేజర్‌న్యూస్: మండలపరిధిలోని మార్చాల గ్రామ శివారులో గల కాటన్ మిల్ వద్ద ఉన్న శ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు మదన్మోహన్ రావు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బుధవారం కొబ్బరికాయల టెండర్‌ను వేలం నిర్వహించడం జరిగింది. కొమ్మగొని యాదయ్య 3,53,116. వేలం పాట పాడి టెండర్ ను దక్కించుకున్నారు, ఈ సందర్భంగా యాదయ్యను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టేపు బాలయ్య, మాజీ జడ్పిటిసి డొక్క హరిదాసు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి కడాల సంతోష మల్లేష్, విజయ డైరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు రాంరెడ్డి ,తాంద్ర వెంకటయ్య, పల్సా నరేష్, డొక్క లింగం, గౌసద్దీన్, యువ నాయకులు తాంద్ర తిరుపతి, వట్టేపు కిషోర్, మార్చాలా శ్రీను, ఫక్రుద్దీన్, వట్టేపు గణేష్, పాండు, సాయిరాం, ఆంజనేయులు, రవి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సంజీవయ్య ఆశయాలను కొనసాగిద్దాం

## - క్రీడాకారులకు గద్వాల హమాలీ కార్మికులకు జెర్సీల పంపిణీ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులంబా జిల్లా కేంద్రంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో సంజీ వయ్య ఆరో వర్ధంతి సందర్భంగా గద్వాల్ ఫుట్బాల్ అసోసియేషన్ మరియు ప్రవీణ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సంజీవయ్యకు నివాళులర్పించారు. జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకటరాముల మాట్లాడుతూ నేటితరం క్రీడాకారులు సంజీవైన స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని అన్నారు సంజీవయ్య రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మరియు ఫుట్బాల్ అసోసియేషన్కు ఎన్నో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. అనంతరం ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు, విశ్వ భారతి స్కూల్ కరస్పాండెంట్ పీ.త్యాగరాజు, పీ.తిరుమల్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సభ్యులు కలిసి క్రీడాకారులకు మరియు పట్టణంలోని హమాలి కార్మికులకు జెర్సీల న పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి విజయకుమార్ ప్రవీణ్ సేవా సమితి అధ్యక్షులు ఇండికా శివ సీనియర్ క్రీడాకారులు డి వై ఎస్ ఓ పి జితేందర్ తిరుమలేష్ జగన్ పాండు వెంకట్ రెడ్డి డిటిడిసి నరసింహ, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి , నల్లన్న, జాడే శ్రీను హరి గౌడు హలీం పులి విజయ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నాగేష్ ,మురళి ,అశోక్ నాగరాజు ,ఉదయ్ ,వెంకటేష్ ,పరమేష్ తదితరులున్నారు.

# ఘనంగా ఉరడమ్మ బోనాల ఉత్సవాలు



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణ నడిబొడ్డున వెలసిన గ్రామ దేవత ఉరడమ్మ దేవతకు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. బుధవారం శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. పట్టణంలోని మహిళలు ఉరడమ్మతల్లి దీవెనలు అందించాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు తీసుకొని ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు ఇచ్చి, నైవేద్యాలు సమర్పించారు.ప్రజలను అంటువ్యాధుల నుండి కాపాడి గ్రామాన్ని చల్లగా ఉంచాలని,భూత ప్రేతలా బారి నుండి కాపాడాలని అందరిని చల్లగా దివించాలని వేడుకున్నారు. ఊరడమ్మ దేవత సేవకురాళ్లకు వస్త్రాలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులపల్లి నరేందర్ ,కోస్గి పట్టణ కాంగ్రెస్ నాయకులు బెజ్జు రాములు, స్థానిక నాయకులు మాజీ వార్డు సభ్యులు నాగులపల్లి శ్రీనివాస్, కోడిగంటి హరి, మాస్టర్ శ్రీనివాస్, తుడుం శ్రీనివాస్, బాలేష్,చందనగారి వేణుగోపాల్ తదితరులు అమ్మవారి ఉత్సవాలలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకంను సద్వినియోగ పరుచుకోవాలి : ఏపీఓ



**వంగూరు మేజర్న్యూస్:** ఉపాధి హామీ కూలీలు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకమును సద్వినియోగపరుచుకోవాలని బుధవారం ఏపీ ఓ శివ శంకర్ గౌడ్ అన్నారు. ఈ పథకం కింద సంవత్సరానికి ఇరవై రూపాయలు కూలీల బ్యాంకు ఖాతా నుంచి కట్ అవుతాయన్నారు. ఈ పథకం 20 సంవత్సరాల వరకు వుంటుందనీ అలా 20 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం జూన్ నెలలో రెన్యువల్ అవుతుందని తెలిపారు. ఈ భీమా పథకాన్ని పొందడం కోసం సంబంధించిన సమ్మతి పత్రాన్ని ఖాతాదారులు బ్యాంకు ఇవ్వాలని 20 సంవత్సరాల కు ఒకసారి సమ్మతి పత్రం ఇస్తే సరిపోతుందన్నారు.18 నుండి 70 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు నని తెలిపారు. వీరికి ఏదైనా బ్యాంకు లో గానీ పోస్ట్ ఆఫీస్ లో గానీ వినియోగం లో ఉన్న ఖాతా కలిగి ఉండాలన్నారు. ఈ భీమా వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ఎవరైనా భీమా కలిగిన వారు ప్రమాదవశాత్తు మరణించినా లేదా ఏదైనా ప్రమాదంలో పూర్తి స్థాయి అంగవైకల్యం సంభవించినా 2 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తారు. అలాగే ఏదైనా ప్రమాదం వల్ల పాక్షికంగా అంగవైకల్యం సంభవిస్తే ఒక లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తారు.ఈ విషయం లో ఆయా గ్రామాల మేట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్యదర్శులు సహకారం అందిస్తారని తెలిపారు. ఇట్టి పథకాన్ని సకాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 14 వేల ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో శివశంకర్ గౌడ్ కోరారు.

# వెదజల్లే పద్ధతిలో వరిసాగు లాభదాయకం

- వరి సాగులో పురాతన విధానానికి మొగ్గుచూపుతున్న రైతు
- దమ్ము చేయకుండా నేరుగా విత్తనాలు విత్తడమే
- కూలీల కొరతను అధిగమించేందుకే
- పెట్టుబడికి ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ





**చిన్నంబావి మేజర్ న్యూస్:** వెదజల్లే పద్ధతిలో వరి సాగు సత్ఫలితాలిస్తున్నది. అదును సమయంలో కూలీలు దొరక్క ఇబ్బంది పడే సందర్భాల్లో ప్రత్యామ్నాయం వైపు చూస్తూ వెదజల్లే పద్ధతి మరియు ట్రాక్టర్ గొర్రు తో పొడినెలలో విత్తనాలు విత్తడం పై రైతులు దృష్టిసారిస్తున్నారు. ఫలితంగా కూలీల ఖర్చు మిగలడమే కాకుండా పంట కూడా ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. నాట్లు వేయడం ప్రస్తుతం పాత తరానికే పరిమితమైంది. నేటి మహిళలు నాట్లు వేసే పద్ధతిపై ఆసక్తి చూపడం లేదు. దీంతో రైతులకు కూలీల కొరత ఇబ్బందికరంగా మారింది. అదేవిధంగా సకాలంలో నాట్లు వేయకపోవడంతో దిగుబడిపై ప్రభావం చూపనున్నది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో ప్రభుత్వం కూడా వెదజల్లే పద్ధతి మరియు డ్రమ్ సీడర్ పై రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించడంతో అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు.

**నాట్లకు పెట్టుబడి ఎక్కువ..** సంప్రదాయ పద్ధతిలో నాటు వేస్తే ఎకరాకు కూలీల మొత్తం కలిపి రూ.6వేలు ఖర్చవుతుంది. డీజిల్, ఎరువుల ధరలు పెరగడంతో సాగు పూర్తయ్యే వరకు ఎకరాకు రూ.25వేల నుంచి రూ.35వేల పెట్టుబడి అవుతుంది. నారును పెంచి మళ్లీ నాటడం వల్ల వేర్లు తెగిపోవడంతో పిలకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండదు. వెదజల్లే పద్ధతిలో నేరుగా పెంచడం వల్ల దిగుబడి అధికమవుతుంది. ఈ పద్ధతిని అవలంబిస్తే పంట ఆరంభంలో మందులతో కలుపును నివారించవచ్చు. అదేవిధంగా సాధారణ సాగుకంటే 10-15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది. ఈ పద్ధతిపై ప్రభుత్వం కూడా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహిస్తున్నది. ఏఈవోల ద్వారా రైతువేదికల్లో సమావేశాలు నిర్వహించి వెదజల్లే, డ్రమ్ సీడర్ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. పాత కాలం వరి సాగు కంటే వెదజల్లే పద్ధతి సులువుగా ఉండడమే గాక అధికఆదాయం వస్తుండడంతో రైతులు అటువైపే మొగ్గుచూపుతున్నారు. సాధారణ వ్యవసాయం కంటే రూ.8వేల నుంచి రూ.10వేల వరకు పెట్టుబడి రూపంలో మిగులుతున్నది.

**మండలంలో ఇలా..** చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాలలో ఖరీఫ్ లో దాదాపు 6500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు గత మూడు సంవత్సరాల నుంచి వెదజల్లే పద్ధతి మరియు పొడినేలలో విత్తనాలు విత్తడం, డ్రమ్ సీడర్ పై దృష్టి సారించారు. వానకాలం కొంతమంది రైతులు ఈ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు రాబట్టడంతో అధిక మొత్తంలో ఈ పద్ధతిపైనే రైతాంగం మొగ్గు చూపుతున్నారు.

**10 ఎకరాల్లో వెదజల్లిన:** పది ఎకరాల వ్యవసాయ భూమిలో వరి విత్తనాలను వెదజల్లా. గతంలో నాటు వేయాలంటే 20 నుంచి 25 రోజులపాటు కూలీల చుట్టూ తిరిగితేగానీ నాటు పడేదికాదు. అది కూడా ఎక్కువ రేటు ఇస్తేనే పూర్తయ్యేది. ఈ బాధలన్నీ పడలేక వెదజల్లే పద్ధతిని పాటిస్తున్నా. గత సీజన్లో ఎకరాకు 30 క్వింటాలు చొప్పున దిగుబడి వచ్చింది. దాంతో ఈ సారి కూడా వెదజల్లే పద్ధతిలో విత్తనాలు వేశా. గింజలు బాగానే మొలిచాయి. 15 రోజులు దాటింది. ప్రస్తుతానికి నా పంట బాగానే ఉంది. మా గ్రామంలోని రైతులు అధికంగా వెదజల్లే పద్ధతిని పాటిస్తున్నారు.

**ఈశ్వరయ్య గౌడ్, రైతు, వెలగొండ.**



పోయిన వానాకాలం ఆరు ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేశాను. సాధారణ నాట్ల కంటే ఈ పద్ధతి చాలా సులువుగా ఉంది. సాధారణ పద్ధతికంటే వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన చెలకలే బాగున్నాయి. నాకు ఎకరాకు రూ.8వేల నుంచి రూ.10వేల ఖర్చు తగ్గింది పంట కూడా ఆశించిన స్థాయిలో వచ్చింది. వెదజల్లే పద్ధతిలో పెట్టుబడి తగ్గి ఆదాయం పెరిగిందని ఆశిస్తున్నా.

**– విమ్మలంక వెంకటస్వామి, రైతు, బెక్కెం**



**వెదజల్లడమే రైతుకు మేలు:** వెదజల్లడం రైతుకు చాలా తేలికైన పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైనది. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావాల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడులు సాధించవచ్చు.

**– మండల వ్యవసాయ అధికారి ఎం.మురళీధర్**

# విద్యార్థి దశ నుంచే కంప్యూటర్ పరిజ్ఞాం ఉంటే ఉన్నత విద్యలో రాణిస్తారు

- జడ్చర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.
- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం కల్పిస్తే ఉన్నత చదువులకు వెళ్లిన తరువాత ఏఐ లాంటి టెక్నాలజీతో చదువుకునేందుకు అవకాశం ఉంటుందనీ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ యోగిత రనా అన్నారు. బుధ వారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి జడ్చర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన %ూ×% - కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నీ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదోవ తరగతి తర్వాత ఉన్నత చదువులకు వెళ్లలేక చదువులు చాలిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఈ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏ ఐ టెక్నాలజీ తో కూడిన విద్యను అందించేందుకు జిల్లాలో దాదాపు 68 పాఠశాలలను ప్రయోగాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులతో కలిసి ఆమె కంప్యూటర్ లో లెక్కల తో పాటు వారికి ఇష్టమైన బొమ్మలను వేయించారు. ఒక్కో పాఠశాలకు ఐదు కంప్యూటర్ లను కేటాయించడం జరిగిందని వాటితో పాటు హెడ్ ఫోన్స్, స్పీకర్ ఫోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులకు ఆమె క్లాసు బోధించడం అందరినీ ఆకట్టుకుంది. మండల విద్యా వనరుల కేంద్రం సమీపంలో గల భవిత (ప్రత్యేక అవసరాల గల పిల్లల వనల) కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పిల్లల వసతులను పరిశీలించారు. భవిష్యత్ తరాలకు కంప్యూటర్ పరిజ్ఞాం, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి : ప్రపంచం వేగంగా డిజిటలైజేషన్ వైపు సాగుతుందనీ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులూ ఈ పోటీ ప్రపంచంలో ముందంజ వేయాలంటే సాంకేతిక విద్య చాలా అవసరం. ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) , కంప్యూటర్ శిక్షణల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుంది. ప్రతి పాఠశాల సాంకేతిక అభివృద్ధికి వేదిక కావాలి అన్నారు.






## సాధారణ ప్రసవంలో 4.1 కిలోల నవజాత శిశువు జననం.

**-ప్రతిరోజు 12 నుండి 15 ప్రసవాలు.**
**-గర్భిణీలకు స్కానింగ్ సౌకర్యం**
**-గైనకాలజి వైద్య సిబ్బందిని అభినందించిన మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి.**



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో బుధవారం ఖమ్మం జిల్లాకు చెందిన ప్రియాంక మొదటి ప్రసవంలో 4.1 కిలోల బరువు గల నవజాత శిశువు కు జన్మనిచ్చిందని తెలిపారు. ప్రసవానంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని,ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధారణ ప్రసవంలో అధిక బరువు గల శిశువు జన్మించడం తో గైనకాలజీ వైద్య సిబ్బందిని మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి ఉషారాణి అభినందించారు. అనంతరం శిశువును తల్లికి అప్పగించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రతిరోజు 12నుండి 15 ప్రసవాలు జరుగుతున్నట్లు తెలిపారు. గర్భిణీలకు స్త్రీ వైద్య నిపుణులు ప్రత్యేకంగా సోమవారం నుండి శనివారం వరకు గది నెంబర్ 21 లో ప్రతిరోజు సాధారణ పరీక్షలు జరుపుతున్నారని , ఇటీవల గర్భవతులకు స్కానింగ్ సౌకర్యం వసతి ఏర్పాటు చేశామని అన్నారు.గర్భిణీలకు తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా అన్ని రకాల మూత్ర ,రక్త పరీక్షలు వారికి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రతి గర్భిణి ఆసుపత్రిలోనే సుఖప్రాసవం జరుపుకోవాలని ఆమె సూచించారు. గర్భవతులకు సహకారిగా హెల్ప్ డెస్క్ సేవలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, డాక్టర్ సుప్రియ ,డాక్టర్ కే. నికిత రెడ్డి ,డాక్టర్ డి.ఝాన్సీ, డాక్టర్ ఎస్ ప్రవళిక, డాక్టర్ ప్రవీణ్ కుమార్,నర్సింగ్ ఆఫీసర్లు మిడ్ వైఫ్స్ ,సిబ్బంది కే లక్ష్మమ్మ, రేవతి ,ప్రసన్న, సువేద ,రేణుక, రాధ , శ్రావణి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి యాదగిరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పాములను చంపడం మానాలి..

**- మీర్జాపూర్‌లో విద్యార్థులకు అవగాహన**
**- పాముల రకాలతో పోస్టర్ విడుదల**



**కోస్గి మేజర్ న్యూస్:** భూమిపై కనిపోయించే అన్ని పాములు విషపూరితము కావని కనిపించిన ప్రతి పామును చంపేయడం సరికాదని జాతీయ హరిత దళ పాఠశాల స్థాయి సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు. ప్రపంచ పాముల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కోస్గి మండలం మీర్జాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావర్ణం లో పాముల పాత్ర అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం లోని విష సహిత విషరహిత పాముల గుర్తింపు వాటి స్వభావాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి సమతుల్యత కాపాడడంలో పాములు కీలక పాత్ర పోషిస్తాయని అహరపు గొలుసులలో పాముల స్థానం ఎంతో ముఖ్యమైనదని వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భూమిపై గల సహజ ఆవరణ వ్యవస్థలను కాపాడటములో పంటలకాశించే చీడపురుగులును భక్షించడములో పైర్లకు నష్టం కలిగించే ఎలుకల సంఖ్యను తగ్గించడంలో పాములు తొడపడ్తాయని అన్నారు. జెర్రిపోతు వంటి విషరహిత సర్పాలు నాగుపాము వంటి విషపూరిత పాముల పిల్లలను తినడం ద్వారా వాటి సంఖ్యను తగ్గిస్తాయని గుర్తు చేశారు. అన్ని పాములు ప్రమాదకరం కావనే విషయం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. పాముల రకాల గుర్తింపు, వాటి విష ప్రభావం, తీసుకువాల్సిన జాగ్రత్తలు, చికిత్సలను డిజిటల్ వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని పాముల రకాలు వాటి స్వభావాలు పై అవగాహన పెరిగేలా పాఠశాల యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో తయారు చేసిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రక్షణ సామాగ్రి అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కార్మికులకు కమిషనర్ టీ. ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం రక్షణ పరికరాలు అందజేశారు. నమస్తే పథకంలో భాగంగా పదిమంది శానిటేషన్, సెప్టిక్ ట్యాంక్, సీవర్ నెట్వర్క్ ఆపరేటర్లకు ఆయుష్మాన్ కార్డ్స్ మరియు పర్సనల్ ప్రొటెక్టివ్ కిట్స్ ని అందజేశారు. ప్రతి ఒక్క సీవర్ నెట్వర్క్ ఆపరేటర్ పీ పీ ఈ కిట్స్ ధరించి క్లీనింగ్ ఆక్టివిటీస్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వజ్ర కుమార్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, శ్రీ చరణ్ రెడ్డి , ఎస్ బీ ఎం కన్సల్టెంట్ సుమిత్ పాల్గొన్నారు.

## డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పి శబ్దకాలుష్యాన్ని నివారిద్దాం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులకు, డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జానపద కళాకారులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళా మండలి, భజన మండలి వివిధ కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గణేష్ మండపాలు నిర్వాహకులకు నృత్యాలు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ అధిక శబ్ద తీవ్రత గల డిజె శబ్ద కాలుష్యాన్ని ఉత్సవాలు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులకు, కళాకారులను ఎస్పీ గారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణ, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్పేట్ ఎస్సై, నరేష్, ట్రాఫిక్ ఎస్సై,సురేందర్, కవులు కళాకారులు, మీసాల రాములు, సవారయ్య, పాండురంగయ్య,ఉందేకోటి కృష్ణ, గంధం నాగరాజు, శ్యామల, ప్రసన్న రాణి, శ్రీదేవి, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చిన్న జంగి రెడ్డి ఘనంగా సంతాప సభ

**- హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలానికి చెందిన కొత్త యశోద ఫంక్షన్ హాల్ యజమాని, కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారవేత మరియు సంఘ సేవకుడు కొత్త చిన్న జంగి రెడ్డి సంతాప సభ ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త చిన్న జంగి రెడ్డి మండల ప్రజలకు మరియు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి సేవ కార్యక్రమాలను మరియు దేవస్థానానికి ఆర్థిక సాయం చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారని తన సేవలను స్మరించుకుంటూ కొత్త చిన్న జంగి రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించాడు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన మిత్రుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు మొత్తంలో హాజరై నివాళు లర్పించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్ ఆఫీసర్ కట్టా చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, సింగల్ విండో మాజీ చైర్మన్ మద్దు నరేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : షి టీమ్ పోలీసులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలు,అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు.మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, కవిత, చెన్నయ్య లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను, మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ డిగ్రీ, పిజి కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు




**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ డిగ్రీ పిజి ఎంబీఏ కళాశాల ఆవరణలో ఎస్బిఐ లైఫ్, సరాస్ ఇండియా క్లౌడ్ బాక్స్ 99 అధ్యాయంలో డిగ్రీ ఎంబీఏ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం ప్రాంగణ నియామకాల డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా నుండి వివిధ కళాశాలల విశ్వవిద్యాలయ నుండి సుమారు 260 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్య అర్హతలు, అనుభవాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థుల నుండి ఎస్ బి ఐ లైఫ్ కు 13, సారాస్ ఇండియా కు 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదర్శ్ కళాశాల అధ్యక్షులు ఎన్. గజ్జలయ్య మాట్లాడుతూ తమ కాలేజీలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలికసౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల కొరకు మరిన్ని క్యాంపస్ డ్రైవ్ లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆదర్శ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల హెచ్ ఓ డి డాక్టర్ రాక్ని జాయిస్ మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి క్యాంపస్ డ్రైవ్ లో నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. నైపుణ్య గల విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ కళాశాల సంస్థ ప్రధాన కార్యదర్శి బి. రాములు, కోశాధికారి వి అరుణ్ కుమార్ రెడ్డి, ఆదర్శ్ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసరావు, ఆదర్శ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల హెచ్ ఓ డి డాక్టర్ రాక్ని జాయిస్, ప్లేస్మెంట్ నిర్వాహకులు, కళాశాల అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## పియు గెస్ట్ హౌస్ ఇంచార్జిగా ఫీజికల్ డైరెక్టర్ డా శ్రీనివాస్



**మహబూబ్ నగర్ మేజర్న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో ఉన్న గెస్ట్ హౌస్ బాధ్యతలను ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన డా శ్రీనివాస్ కు అప్పజెపుతూ నియామక ఉత్తర్వులను బుధవారం రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు అందజేశారు. డా శ్రీనివాస్ వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## పెండింగ్ రేషన్ కార్డుల ప్రక్రియను క్లియర్ చేసిన తహసీల్దార్

**దామరగిద్ద మేజర్న్యూస్:** మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆపరేటర్ జాయినింగ్ ఆలస్యం కావడంతో కొన్ని రేషన్ కార్డులు గత వారం రోజులుగా పెండింగ్ లో ఉన్నాయి.అయితే ఇట్టి విషయాన్ని తహసిల్దార్ చొరవ తీసుకొని నారాయణ పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూసేకరణ విషయంలో బిజీగాగా ఉన్నపటికీ, తహసీల్దార్ తిరుపతయ్య అఫిస్ సమయం అయిపోయిన కూడా ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకొని, అదనంగా ప్రత్యేకంగా సమయం వెచ్చించి తనే దగ్గర ఉండి మండలంలోని మొత్తం పెండింగ్ రేషన్ కార్డుల సమస్యలను పరిస్కరించండంతో, రేషన్ కార్డు లబ్దిదారులుహర్షం వ్యక్తం చేశారు.

### నేడు కుట్టుమిషన్లను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణపేటశాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి గురువారం మధ్యాహ్నం 2. 30 గంటలకు నారాయణపేట పట్టణంలోని ఎస్. ఆర్. గార్డెన్ లో లబ్ధిదారులకు కుట్టు మిషన్ల ను పంపిణీ చేయనున్నట్లు అధికారులు. తెలిపారు ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# కరుణించని వరుణుడు

## - ఆందోళన చెందుతున్న రైతులు



**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం లో మే నెలలో ముందస్తు వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సాగుకు సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా జూన్ నెలలో వేరుశనగ కంది, ఉల్లి, కొర్ర, సజ్జ, పత్తి, ఆముదాలు సాగు చేశారు సాగు చేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడకపోవడంతో వేసిన పంటలు వాడి పోతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఎండలు కూడా పెరగడంతో మొలచిన మొలకలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక ఎకరాకు 10 వేలు నుండి 20వేల రూపాయల వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలన్నీ ఎండిపోతాయని కావున వ్యవసాయ అధికారులు పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు.

### ప్రజలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి ఏఎస్ఐ శంకరయ్య



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రజలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శంకరయ్య అన్నారు.పట్టణ కేంద్రంలో ఏఎస్ఐ శంకరయ్య ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకరయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సమాజంలో కలుగు మార్పులకు అనుగుణంగా ప్రజలందరూ సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మత్తు పదార్థాల వాడకం వ్యక్తిగత జీవితం కుటుంబం సమాజాన్ని నాశనం చేస్తుందని యువత దీనికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నంబర్ కి 1930 కి, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.చట్ట విరుద్ధమైన బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలకు వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలందరూ చట్టపరమైన నైతిక బాధ్యతను గుర్తించి మంచి సమాజానిర్మానంలో భాగస్వాములు అవ్వాలని ఏ ఎస్ ఐ తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎస్ఐ సురేష్, నరేష్, నరేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల లో ఉన్న ఆదివాసి చెంచులందరికీ ఇందిరమ్మ ఇల్లు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**పదర. మేజర్ న్యూస్ :** నల్లమల్ల ప్రాంతంలో ఉన్న ఆదివాసి చెంచులందరికీ ఇందిరమ్మ మంజూరు అవుతాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం నాడు పదర మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఆదివాసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రోసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసించులకు ఇందిరా ఇల్ల తోపాటు అవసరమైన మౌలిక వసతులతో వ్యవసాయ అభివృద్ధి కోసం ఇందిరా సౌర విద్యుత్ పథకాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా ఆదివాసించుల అందర్నీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను ఆదివాసి చెంచులు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్. మాజీ సర్పంచ్ ప్రవీణ్. దశరథ్ నాయక్. వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్. సీనియర్ నాయకులు చిన్న చంద్రయ్య. ఎంపీడీవో వెంకటయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి

### డిప్యూటీ సీఈఓ,ఈవీఎం నోడల్ అధికారి హరి సింగ్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని,కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ,ఈవీఎం నోడల్ అధికారి హరి సింగ్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను రాష్ట్ర స్థాయి బృందం డిప్యూటీ కలెక్టర్ ఎస్.చెన్నయ్య, ఈవీఎం కన్సల్టెంట్ ప్రసాద్,జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ భద్రత, ప్రవేశ నియమాలు,సీసీ కెమెరాల పర్యవేక్షణ,నమోదు పత్రాలు మొదలైన అన్ని అంశాలపై సమగ్రంగా పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ హరి సింగ్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం లేకుండా,ఎన్నికల కమిషన్ జారీ చేసిన అన్ని మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు.స్ట్రాంగ్ రూమ్ లోపల మరియు బయట భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలన్నారు. నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ జరుగుతుండాలని సూచించారు. ప్రతి రికార్డులో అన్ని వివరాలు స్పష్టంగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### జోరందుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పలు వీధుల్లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవతంగా కొనసాగుతున్నావి ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల న్నిర్మాణ పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సూర్య ప్రకాష్ రెడ్డి,ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు జమాల్ ,టప్ప యజ్ఞదత్తు, నాసిర్ ఖాన్, కటికే దత్తు, కటిక మోహన్ గ్రామపంచాయతీ సిబ్బంది కనకప్ప, పోలప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని గుండూర్ గ్రామానికి చెందిన మొగిలి లింగమయ్య తండ్రి శివయ్య ఇటీవల మృతిచెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్ బుధవారం బాధితుని నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం శివయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పాయల్ గోపాల్, బాలు,తదితరులు ఉన్నారు.

### భీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ సమీపంలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయం దగ్గర గురువారం ఉదయం 10 గంటలకు భీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు (మాజీ ఎమ్మెల్యే )ఎస్ .రాజేందర్ రెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న భీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 13న మక్తల్ లో నిర్వహించిన, జిల్లా స్థాయి కే లో ఇండియా బాలికల రోడ్డు స్పీడ్ జూనియర్ సైక్లింగ్10 కిలోమీటర్ల పోటీలలో మక్తల్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులు పాల్గొని, ప్రతిభను చాటి సౌత్ జోన్ జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు వార్డెన్ బి .అనిత ఒక ప్రకటనలో తెలిపారు. కే లోఇండియా ఉమెన్స్ సౌత్ జోన్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలికలను, ప్రోత్సాహం అందించిన హాస్టల్ వార్డెన్ బి. అనితను బుధవారం గర్ల్స్ హాస్టల్లో జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్, సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సన్మానించి ,అభినందించారు. హాస్టల్ వార్డెన్ బి .అనిత మాట్లాడుతూ సౌత్ జోన్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 20న హైదరాబాద్ బండ్లగూడ నాగోల్ లో జరుగు జాతీయ స్థాయి సైకిలింగ్ క్రీడల్లో పాల్గొంటారని, నేను కూడా విద్యార్థి దశలో విశ్రాంత పీఈటి గోపాలం సార్ దగ్గర క్రీడలను నేర్చుకుని రాష్ట్రస్థాయి వాలీబాల్ , కబడ్డీ పోటీలలో పాల్గొన్ననని క్రీడలు అంటే నాకు ఇష్టమని అందుకే మా బాలికలను ప్రోత్సహిస్తున్నానని బి. అనిత తెలిపారు. జాతీయస్థాయి కే లో ఇండియా ఉమెన్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన ఎస్సీ గర్ల్స్ హాస్టల్ బాలికలను ,అందుకు కృషిచేసిన వార్డెన్ బి .అనితను నారాయణపేట జిల్లా డి.ఎస్.సి.డి.ఓ ఉమాపతి అభినందించారు.

### బీ సీ లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించడం హర్షనీయం

### - ఐ ఎన్ టి యూ సీ - జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్



**పాలమూరు మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించడం హర్షనీయమని ఐ ఎన్ టి యూసీ జిల్లా అధ్యక్షులు, బీసీ నాయకులు రాములు యాదవ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణలో కులగణన చేపట్టి న పార్టీ అని కొనియాడారు. రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com

గురువారం
17 జులై 2025

## బుద్ధారం రిజర్వాయర్ ముంపు రైతులకు పరిహారం నిధులు మంజూరు ... రూ - 6 కోట్ల 16 లక్షలు మంజూరు...



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ లో ముంపుకు గురైన రైతులకు రాష్ట్రప్రభుత్వం ముంపు పరిహారం నిధులు మంజూరు చేసిందని కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి మండలాలు ఇన్చార్జి సత్య శిలారెడ్డి రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఒక ఎకరాకు 12 లక్షల 42 వేల 989 రూపాయలు మంజూరు చేసిందని మొత్తం 121 ఎకరాల గాను 186 మంది రైతులు లబ్ధి చేకూరినట్లు వివరించారు. గత ప్రభుత్వం రైతులకు నష్టం చేసిందని వారు ఆరోపించారు ఏదుల రిజర్వాయర్ ముంపు గురైన రైతులకు కేవలం రూ రూ 5:30 లక్షలు మాత్రమే నష్టపరిహారంగా అందించిందని అంతేగాక రిజర్వాయర్ పూర్తి అయిన తర్వాతనే అందజేసిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతుల పక్షపాతి అని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రిజర్వాయర్ పూర్తికాకముందుకే మంజూరు చేయించారని ఇందుకు రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని దాదాపు 40 వేల ఎకరాలు సాగునీరు అందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ అచ్యుత రామారావు వెంటారావు వేమారెడ్డి గంటా వెంకట్ రెడ్డి శేఖర్ వెంకటయ్య బాలయ్య తదితరులున్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాంపూర్



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో అబివృద్ధి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 10 లక్షల రూపాయలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో, 7లక్షలు డ్రైనేజీ కి, 3లక్షలు సి సి రోడ్డు పనులను మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ సహకారంతో మంజూరు చేయడం జరిగింది. ఇట్టి సిసి రోడ్డు డ్రైనేజీ పనులను నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, డిసిసి జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగన్నగారి వివేక్ వర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో పనులను ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భట్టుమూర్తి, గ్రామ అధ్యక్షులు నాగన్నగారి నర్సింహారెడ్డి, రామేశ్వరమ్మ, మాలన్ బీ,మాజీ సర్పంచ్ వెంకటయ్య, బొమ్మ వెంకటరెడ్డి, బాల్ రెడ్డి, రాంరెడ్డి, నాగన్నగారి రాజేశ్వర్ రెడ్డి,కొనింటి కురుమయ్య, బొంబాయి అంజన్న, కర్రే అంజన్న, లావు వెంకటన్న, జుట్టు వెంకటన్న,దేవన్న, జైపాల్ గౌడ్, బెల్లాది నాగరాజు, మేతరి రాములు, నర్వ వెంకటన్న,పత్తి లక్ష్మయ్య, తెలుగు కృష్ణయ్య,తెలుగు బాలప్ప, నర్వ రామస్వామి,వడ్డే చిన్న అంజన్న,బుడ్డెసాబ్, కమాలియా,మ్యాతరి రమేష్ తదితరులు పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైక్ ని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం, వ్యక్తి కి గాయాలు

**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లీ మండల కేంద్రం నుండి కేశంపేట వెళ్ళు రహదారి లొ బొంతగట్టు సమీపంలో ఉన్న చింతచెట్ల మూలమలుపు వద్దా బుధవారం ఉదయం ఒక గుర్తు తెలియని వాహనం బైక్ ను ఢీ కొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేవల్లి గ్రామానికి చెందిన గొల్ల రాములు (27) అనే వ్యక్తి, బుధవారం గొల్లపల్లి నుండి స్వంత గ్రామానికి బైకుపై వస్తుండగా, ఎదురగా రేవల్లి నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం బైక్ ని ఢీకొనడంతో, కిందపడడం జరిగింది. ప్రమాదం లొ రాములుకి తీవ్ర గాయాలయిా కుడి కాలు విరిగింది. సంఘటన చుసిన స్తానికులు వెంటనే క్షతగాత్రుని అంబులెన్స్ లో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడం జరిగింది.

## పి ఆర్ టి యు-టీఎస్ సభ్యత్వం కార్యక్రమం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పిఆర్టియు టీఎస్ సభ్యత కార్యక్రమం నిర్వహించారు మండలంలోని ఉపాధ్యాయులు హాజరయ్యారు టిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు బౌద్ధ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించుకోవాలని మౌలిక పరిస్థితులు కల్పించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి యాదగిరి మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ చారి కార్యదర్శి దేవేందర్ తిరుపతిరెడ్డి గౌరవ అధ్యక్షులు ఎండి లతీఫ్ తదితరులున్నారు.

# చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలి

### - విద్యార్థులందరికీ కంప్యూటర్ పరిజ్ఞానం నేర్పించాలి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా, సకాలంలో వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా, సకాలంలో వేయించాలని సూచించారు. టీకాల సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు. వంద శాతం పిల్లలకు టీకాలు వేయాలని, వారి సమాచారం ఎప్పటి కప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. డైబెటిక్ కూడా పరీక్షలు చేసి మందులు ఇవ్వాలన్నారు. విద్యార్థులందరికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలి. పిల్లలకు పాఠశాల దశ నుంచే కంప్యూటర్ విద్య పై పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన కృత్రిమ మేధస్సు (ఏ ఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. బుధవారం శ్రీరంగాపురం మండలకేంద్రంలోని జడ్పహెచ్ ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేశారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని, విద్యార్థులు కృత్రిమ మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐ.డి ఎవరి ఐ.డి వారే వాడేవిధంగా చూడాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులు గణితంలో మంచి పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు. కలెక్టర్ వెంట టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చేయూత వికలాంగుల పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే తూడి మెఘరెడ్డికి వినతిపత్రం అందజేత :



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** ఈనెల 20న జరిగే చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చెయ్యండి. టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక. చేయూత పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెంచాలని డిమాండ్. కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు బుధ వారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుషాకుమార్ విహెచ్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించిన అనంతరం ఈ సమావేశం సందర్భంగా పాల్గొని టైగర్ జంగయ్య మాదిగ మరియు గంధం గట్టయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా సమన్వయకర్త మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం చేయూత పెన్షన్లు 2000 నుంచి 4000, వికలాంగుల పెన్షన్లు 4000 నుంచి 6000, కండరాల క్షీణించిన వారికి 15000 రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వచ్చిన ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని తెలియచేయడం జరిగింది. ఈ అంశాన్ని ప్రజల ముందు ఉంచడానికి ఈ నెల 20న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, నాయకత్వంలో అన్ని సామాజిక పెన్షన్ దారుల, వికలాంగుల మరియు బీడీ కార్మికుల పెన్షన్ దారుల సమావేశం వనపర్తి టౌన్‌లోని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ నెల 20న వికలాంగుల చేయూత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జిల్లా నలువైపుల నుంచి పెన్షన్ దారుల వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలోగంధం కృష్ణయ్య మాదిగ, విహెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాసులు,వి హెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంధం చంద్రయ్య,గంధం లక్ష్మయ్య,మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి పరుశ రాముడు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు విష్ణు మాదిగ, ప్రవీణ్ మాదిగ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయటమే ప్రజాప్రభుత్వం లక్ష్యం

### - రాయల్ ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కలెక్టర్ ఆదర్శ్ సురభి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం కొత్తకోట మండలాల మండలాలలో రాయల్ ఫంక్షన్ హాల్లోఇందిరా మహిళా శక్తి సంబరాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి ముందుగా మహిళలు బోనాలతో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. రుణాలను తీసుకున్నవారికి నచ్చినా విధంగా ఎవ్వరి కాలమీద వారు కష్టపడి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు, మరియు సంఘములో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాధ బీమా వర్తిస్తుందని అన్నారు. ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు,సోలార్ పవర్ ప్లాంట్లను, పెట్రోల్ బంకులను, స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్, కోళ్ల పెంపకం, పాల డైరీల ఏర్పాటుకు మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తామని అన్నారు. వెనుకబడిన మహిళలకు చేయుతగా ఉచిత ఆర్టీసీ ప్రయాణంలో పాటు ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కొత్తకోట మండలం మరియు మదనపూర్ మండలం స్వయం సహాయక 1035 సంఘాలకు వడ్డీ లేని రుణాలు మూడుకోట్ల నలభైనాలుగు లక్షల రూపాయలు 74స్వయం సహాయక సంఘాల కు బ్యాంకు రుణాల పంపిణీ 2025-26కు గానూ ఎనిమిది కోట్ల ముప్పై లక్షలు స్వయం సహాయక సంఘాలు ఆర్టీసి వారికి అద్దె ఇచ్చినా రెండు బస్సుల ద్వారా వచ్చినా ఆదాయం ఒక్క నెలకు ఒక్కలక్ష ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు స్వయం సహాయక సభ్యులకు లోన్ భీమా 6మంది సభ్యులకు కలిపి రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలనీ తెలియజేశారు. అంతేకాకుండా ఈ దేవరకద్ర నియోజక వర్గ మహిళలు అన్నిరంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తరుపునా నేను ఈ స్థానిక ఎమ్మెల్యేగా అందుబాటులో ఉంటూ మీకు పూర్తి సహాయసహకారాలు అందిస్తానని తెలియజేసినా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూఈ జిల్లాలోని అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంక్‌ల నుంచి రుణాలు అందేలా చేస్తామని, మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహం అందిస్తామని తెలిపారు. మహిళ సంఘాల చెక్కులను ఎమ్మెల్యే కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్ మదనాపురం మండలం కొత్తకోట మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎమ్మెల్యేలు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు జిఎంఆర్ యువసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సూర్యాపేటలో జరిగే కెవిపిఎస్ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. పరంజ్యోతి, కర్రెప్ప పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులు జూలై 22, 23, 24, తేదీలలో మూడు రోజులపాటు సూర్యాపేటలో జరగనున్నాయని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా 400 మంది ఎంపిక చేసిన కార్యకర్తలు హాజరవుతారని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో వివిధ సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై అవగాహన కల్పిస్తారని, శిక్షణ తరగతులకు జోగులాంబ గద్వాల జిల్లా కార్యకర్తలు కూడా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు గట్టు మారెన్న మాట్లాడుతూ బిజెపి రూపంలో భారత రాజ్యాంగానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతున్నదని, రాజ్యాంగ పరిరక్షణ కోసం దళితుల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ లను రద్దుచేసి, దళితులను బానిసలుగా చేసే ఆర్ఎస్ఎస్ మనువాద విధానాలకు, కుట్రలకు వ్యతిరేకంగా అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు చైతన్యం కావాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు కేజీబీవీలలో జరుగుతున్న మారణాలకు గల కారణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజులు,విజయ్ కుమార్,ఎల్కుర్ సవారన్న కొరిపాడు మధు తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com



## భూభారతి లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి : కలెక్టర్ ఆదర్శ సురభి..

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో తహశీల్దార్ల, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసీల్దార్ లాగిన్ లోనే పరిష్కరించవచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్ కు పంపించాల్సింది ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్లు, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వయోజనులకు అక్షరాస్యత కోసం ఉల్లాస్ జిల్లా రిసోర్స్ పర్సన్ మణికంఠ రావు



**లింగాల ,మేజర్ న్యూస్:** నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా అమల్లోకి తెచ్చిన ఉల్లాస్ పథకం లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ మణికంఠరావు అన్నారు. బుధవారం లింగాల హైస్కూల్లో నేషనల్ లిటరసీ మిషన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వంచే మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ లో 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకు డిజిటల్ విధానంలో ఉల్లాస్ యాప్ ద్వారా పదిమందికి ఒక వాలంటీర్ చొప్పున ఏ విధంగా చదవడం రాయడం నేర్పించాలో వివరించారు . నిజ జీవితంలో కావలసినటువంటి గణిత సమస్యలు ఇతర జీవన నైపుణ్యాలు మొదలైన అంశాలపై డిజిటల్ విధానంలో ఉల్లాస యాప్ ద్వారా సామాజిక బాధ్యతగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమము గూర్చి అవగాహన పెంచుకోవాలని జిల్లా రిసర్స్ పర్సన్ మణికంఠరావు సూచించారు. ఉల్లాస్ అమలు విధానం గురించి ప్రతి గ్రామం నుంచి వివో ఏలు నిర్వహించిన సర్వే ఆధారంగా అట్టి వివరాలను డిస్టలైజ్ చేయుటకు కావలసినటువంటి శిక్షణ సామర్థ్యాలను జిల్లా రిసోర్స్ పర్సన్ మణికంఠ రావు గారు మరియు మండల రిసోర్స్ పర్సన్ బాలంజనేయులు శిక్షణ పూర్వకంగా వివరించడం జరిగింది. వయోజనులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలకు కల్పించాలని ఏపీఎం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుట మనందరం సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొండయ్య , మండల మహిళా సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ రవి ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామా గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

## వారం రోజులుగా వెలగని వీధి దీపాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని నాగపూర్ గ్రామంలో గత వారం రోజులుగా వీధి దీపాలు వేలగడం లేదు, గ్రామస్థుల కథనం మేరకు నాగపూర్ గ్రామంలో ఉన్న కొత్త ప్లాట్ల లొ ఉన్న స్తంభాలకు పోయిన వారంలో వర్షాలు కురిసినప్పటి నుండి వీధి దీపాలు వెలగడం లేదని, పంచాయతీ అధికారులకు చెప్పగా వారు నేడు, మాపు అంటూ కాలం వెల్లదిస్తున్నారు కానీ దీపాలు వెలగడం లేదు, ప్రస్తుత వర్షాకాలం లొ రాత్రి పూట దారి వెంట నడవడానికి చీకట్లో ఏమన్నా విష సర్పలు, తేల్లు, పురుగులు ఏమన్నా కాటు వేస్తాయో అని బయపడుతున్నామన్నారు. ఇక నైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి
- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్



**మద్దూర్ మేజర్ న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మద్దూర్ పట్టణ కేంద్రంలో ఉన్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అలీ ఈ ధర్నాకు హాజరై మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్, మరియు గర్ల్స్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడ్డ వాష్ రమ్ లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8000 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ గురుకుల పాఠశాల గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ హయంలో శంకుస్థాపన చేసినది, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇప్పుడు శంకుస్థాపన చేసి ఇప్పటివరకు గురుకుల పాఠశాల నిర్మించలేని పరిస్థితి నెలకొందని ఆగ్రహించారు. అద్దె భవనంలో విద్యార్థులు నిద్రపోవడానికి ప్లేస్ లేక క్లాసులు వినడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఒకే దగ్గర తింటూ ఒకే దగ్గర క్లాసులు వింటూ ఒకే దగ్గర నిద్రపోయే పరిస్థితి ఉందని అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రధానమైన డిమాండ్స్: 1) విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. 2) పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి. 3) గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి. 4) మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి. 5) విద్యార్థులకు ఉచిత బస్ పాసును ఇవ్వాలి. 6) నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మార్వో మహేష్ గౌడు కు అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, లాల్, మౌలాలి, వెంకటేష్,రాజేష్, నరసింహ, లావణ్య,నిఖిత, రామేశ్వరి, వీరితోపాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం... - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రూ : 11 కోట్ల 26 లక్షలు రూపాయలతో 30 పడకు ఆసుపత్రి సుమారు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న గోదాముల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఆసియా ఖండంలోనే గుర్తింపు పొందిన పెబ్బేరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు బుధవారం పెబ్బేరు మునిసిపాలిటీలో నూతనంగా నిర్మించనున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి.... ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయిన వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంతో పాటు మరో నూతన గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 11 కోట్ల 26 లక్షల రూపాయల వ్యయంతో 6 పడకల నుంచి 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించి నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఎన్నో ఏళ్లుగా ప్రధానంగా ఉన్న సమస్యను తీర్చేందుకే ప్రభుత్వం ప్రస్తుతం రూ.11.26 కోట్లను విడుదల చేసిందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ జాతీయ రహదారిని ఆనుకుని ఉండడంతో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంల్లో క్షతగాత్రులను మొదట పెబ్బేరుకే తీసుకువస్తారని,.గత పాలకుల నిర్లక్ష్యంతో ఇక్కడి ఆసుపత్రిని 6 పడకలకే పరిమితం చేయడంతో ట్రీట్మెంట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యపై పూర్తిగా స్టడీ చేసి రాష్ట్రంలో సీఎంతో పాటు మంత్రులను కలిసి వెంటపడి భట్టి విక్రమార్కను ఒప్పించి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ముందుగా పెబ్బేరు మార్కెట్ యార్డులో గతంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గోదాం భవన నిర్మాణానికి, పాటు మరో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మరో గోదాం నిర్మాణానికి ప్రభుత్వం దాదాపు 8 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు ఇందుకు సంబంధించి ఆయన భూమి పూజ చేసే పనులను ప్రారంభించారు పెబ్బేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతుందని, దానిని దృష్టిలో ఉంచుకొని త్వరలో ఆర్డీవో ఆఫీసు, పోలీసు సర్కిల్ ఆఫీసును కూడా తీసుకొస్తున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గంధం రాజశేఖర్, మైనార్టీ అధ్యక్షులు షకీల్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, పాతపల్లి సర్పంచ్ రవీందర్, వెంకటేష్ సాగర్, నాయుడు, పెబ్బేర్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం నుంచి చందాపూర్ గ్రామం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. శ్రీనివాసపురం వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. రోడ్డు వెడల్పును తగ్గించకుండా చూడాలని సూచించారు. స్థానిక నాయకులు అధికారులతో సమన్వయమై పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, బ్రహ్మం చారి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ

- భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం లో భాగంగా శంకుస్థాపన చేసిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మదనాపురం పర్యటనలో ఎంపీడీకే.అరుణమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం ద్వారా ఎన్నో పథకాలు ప్రజలకు అందిస్తుంది. గ్రామపంచాయతీకి వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివే రేషన్ బియ్యం కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నాయి కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంమేము ఇస్తున్నట్లు గత పదివేలలో బిఆర్ యస్ పార్టీ వాళ్లు మొత్తం మేమే చేశామని పదేళ్ల బి ఆర్ఎస్ పార్టీకి ఇచ్చారు ఒకసారి కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు ఈసారి భారతీయ జనతా పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వండి అని ఎంపీ అరుణ అన్నారు.- మదనపురంలో మండల పార్టీ ఆధ్వర్యంలో నర్సింగాపురం గ్రామం నుండి శివ యువ నాయకుడు ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు ఏంటి అరుణ చేతుల మీదుగా బిజెపి పార్టీలో చేరారు. రానున్న స్థానిక ఎలక్షన్లో అన్ని గ్రామ పంచాయతీలు ఎంపీటీసీలు జడ్పిటిసి లు చేసుకోవాలని అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుంది భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జీ , పార్లమెంట్ కన్వీనర్ దోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రశాంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల అధ్యక్షులు వంగూరు రామకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, అమర్నాథ్, భరత భూషణ్, నితిన్ కుమార్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

### - మహబూబ్‌నగర్ యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్లు టి. రమేష్ బాబు, టి. రాజేష్ బాబు



**చారకొండ,మేజర్‌న్యూస్:** యూనియన్ బ్యాంకు లో రైతులకు, ఖాతాదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని మహబూబ్‌నగర్ యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్లు రమేష్ బాబు, రాజేష్ బాబు అన్నారు. బుధవారం వివిధ పత్రికల్లో చారకొండ యూనియన్ బ్యాంకు మేనేజర్ రమేష్ రైతులు, ఖాతాదారుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని వచ్చిన వార్తలకు స్పందించిన జిల్లా యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్లు రమేష్ బాబు, రాజేష్ బాబు చారకొండ యూనియన్ బ్యాంకు ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, ఖాతాదారులకు సకాలంలో క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు చెల్లించి రైతులు, ఖాతాదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని బ్యాంకు మేనేజర్ రమేష్ కు సూచించారు. బ్యాంకులో ఎలాంటి ఇబ్బందుల ఎత్తకుండా చూసుకోవాలని రైతులకు, ఖాతాదారుల లావాదేవీల కు సంబంధించిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మేనేజర్ రమేష్ కు ఆదేశించారు. చారకొండలో 1978లో యూనియన్ బ్యాంకు ను ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 47 ఏళ్లు అయిందని అన్నారు. యూనియన్ బ్యాంకు లో క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు, ముద్ర లోన్లు, వెహికిల్ , ఎస్ ఎం ఈ, గృహ రుణాలు, వ్యవసాయ సంబంధిత రుణాలు, డైరీ లోన్స్, కోళ్ల పరిశ్రమలు తదితర లోన్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. యూనియన్ బ్యాంకు లో ఇప్పటివరకు 150 కోట్ల టన్నోవరుకు చేరుకుందని అన్నారు. ఖాతాదారులు, రైతులు యూనియన్ బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ రమేష్, అచ్చంపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోళ్ల. నరసింహ, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

## కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** మహారాష్ట్ర రాష్ట్రంలోని శక్తిపీఠం అయినా కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని మరియు బనశంకరి అమ్మవారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది. ఎమ్మెల్యే కి దేవాలయంలో కమిటీ సభ్యులు శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట వారి మిత్రబృందం సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల, నందిన్నె ప్రకాష్ రావు స్వామి, ప్రదీప్ స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు బుధవారం వనపర్తి పట్టణంలోని ఏం వై ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్లకు సంఘం తరఫున అందించే రాష్ట్రస్థాయి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఫోటోగ్రాఫర్ల సంఘానికి కావలసిన సంఘ భవన నిర్మాణాన్నీ త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు సోనీ కంపెనీ తరఫున నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
### - బల్మూర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మెజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలికల మరుగుదొడ్లను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక నాయకుల మరియు మండల నాయకుల విజ్ఞప్తి మేరకు పాఠశాలను విద్యార్థినీ విద్యార్థులు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో మాట ఇచ్చి ఉపాధి హామీ పథకం లోనుంచి 20 లక్షల రూపాయలను మంజూరు చేయించి ఆ పనులు పూర్తి అయినందుకు ప్రారంభించారు, ప్రారంభ అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని , తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు మొదలగున అందిస్తూన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయురాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షులు ఖదీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్లు సుధాకర్ గౌడ్, నర్సింగరావు, ఎల్లికంటి శ్రీనివాసులు మైలారం, వంశీ యువసేన తాలుక అధ్యక్షులు బుజ్జుల రవీందర్, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, ఉపాధ్యక్షులు మాశన్న, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ఓబిసి సెల్ అధ్యక్షులు శివ, ఎస్టి సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, ఐఎన్టీయూసీ అధ్యక్షులు చందు నాయక్, శైలేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, తగురం మహేష్, దేవేందర్ గౌడ్, చంద్రమౌళి, సాయి, ఎంఆర్ఓ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

### - వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి
### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని నాటి ఇందిరాగాంధీ నుండి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దాకా రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని నేడు గ్రామాలలో హామీల అమలుతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఖిల్లా గట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పల్లె ప్రకృతి వనం వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అలనాటి వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు అనంతరం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదాతలకు మంజూరైన రాయితీ రుణాల కు సంబంధించిన పత్రాలను అందజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతలకు కావలసిన అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు సింగిల్ విండో బ్యాంకుల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోల్డ్ లోన్, వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలను అందజేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామరాజు వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, మనాజిపేట సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి మండల బిజెపి అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ రెవెన్యూ ఆఫీసు నుండి ఈనెల 10వ తేదీ వరకే నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక అనుమతులు 20 ట్రాక్టర్లకు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ అధికార పార్టీకి చెందిన నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రోజుకు 70 ట్రాక్టర్లతో 200 ట్రిప్పుల వరకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాను ఆపకపోతే రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సిలివేరు సైదులు జిల్లా నాయకులు చింతకుంట్ల సైదులు వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112